క్లుప్తంగా

ఏపీ సీఎంను కలిసిన డీఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు



నిజాంసాగర్: ఏపీలోని విశాఖపట్నంలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో డీఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కలిశారు. నెల్లూర్ పట్టణంలో ఏర్పాటు చేయనున్న కంపెనీని తరుపున ఆయన పెట్టుబడుల సదస్సుకు హాజరయ్యారు.

స్టడీ మెటీరియల్ అందజేత



రాజంపేట: పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను సేవ్ ద గర్ల్ చైల్డ్ అనే స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు నవాబ్ శివకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో వంద మంది నిరుద్యోగులకు అందజేశారు. కష్టపడి చదివి ఉద్యోగం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఆడపిల్ల సంరక్షణ కోసం సంస్థ పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో బొర్ర రాజాగౌడ్, అనిల్, స్వామి, శ్రీదర్, రవి, కిరణ్, రమేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



రాజంపేట: మండలంలోని పొందుర్తి గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే గంపగోవర్దన్ కుమారుడు గంప శశాంక్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగకిషన్, ఎంపీటీసీ బాల్రాజ్ గౌడ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటాం



బాన్సువాడ రూరల్: అధైర్య పడకండి అండగా ఉంటానని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల మృతి చెందిన వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ సలాంబిన్ అలీ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఆదివారం ఆయన చిన్న రాంపూర్ గ్రామంలో సలాంబిన్ అలీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు షేక్ అజీం, అజీజ్, నజీర్, ముబీన్, మోహన్‌రెడ్డి, పర్వుగొండ ఉన్నారు.

పండుగ సందడి



బాన్సువాడ రూరల్: హోలీ పండుగను పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల్లో యువకులు ఉత్సాహంగా కోలాటం కార్యక్రమంలో పాల్గొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అర్ధరాత్రి భజన పాటలతో కోలాటం ఆడుతున్నారు. చిన్నారులు జాజర ఆడుతూ ఇంటింట తిరిగి బహుమతి స్వీకరిస్తున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

లింగంపేట: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం పీఎంపీ డాక్టర్ల జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ మాట్లాడుతూ పీఎంపీలు గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రభుత్వం పీఎంపీలకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు జొన్నల రాజు, గౌరవ అధ్యక్షుడు భీమ్‌రాజు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కామదహనం

దోమకొండ/రామారెడ్డి: కామదహన కార్యక్రమం దోమకొండ, రామారెడ్డిలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. దోమకొండ బురుజు ప్రాంతం, మార్కండేయ మందిరం, సుభాష్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, ఎంపీపీ శారద, సర్పంచ్ నల్లపు అంజలి, ఉపసర్పంచ్ గజవాడ శ్రీకాంత్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఐరేని నర్సయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఇటుక బట్టీలు.. పొగతో ఇబ్బందులు

- జాతీయ రహదారి పక్కన ఇష్టారాజ్యంగా ఏర్పాటు
- పొగతో రాత్రిపూట వాహనదారులకు సరిగా కన్పించని రహదారి
- పట్టించుకోని అధికారులు



జగన్నాథ్‌పల్లి సమీపంలో ఉన్న ఇటుక బట్టీలు



జాతీయ రహదారి సమీపంలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలు

పెద్దకొడప్‌గల్: అనుమతుల్లేకుండా ఇటుక బట్టీలు ఎక్కడ పడితే అక్కడ ఏర్పాటు చేస్తున్నారు. వాటి వల్ల వచ్చే పొగతో రాత్రి పూట వాహనదారులకు సరిగా రహదారి కూడా కన్పించని పరిస్థితి. దీంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదాలు సంభవిస్తాయోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. జగన్నాథ్‌పల్లి గ్రామంతో పాటు 161 నంబర్ జాతీయ రహదారి సమీపంలో ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. పెద్ద కొడప్‌గల్ నుంచి బిచ్కుంద వెళ్లే మార్గంలో ఇటుక బట్టీల నుంచి వెలువడుతున్న పొగ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురౌతున్నాయని వాహనదారులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా ఇటుక బట్టీల నిర్వాహకులు వ్యవసా యానికి ఉపయోగించే ఉచిత విద్యుత్‌ను వినియోగిస్తున్నారు. అంతేకాకుండా ఇటుకల తయారీకి మట్టి కోసం చెరువుల్లో పెద్ద ఎత్తున తవ్వకాలు చేపడుతున్నా అధికారులు స్పందించడం లేదు. ఇటుక బట్టీలు పట్టా భూముల్లో కాకుండా నాలా అనుమతి (కమర్షియల్ ల్యాండ్) తీసుకున్న ఇతర ప్రదేశాల్లో మాత్రమే ఏర్పాటు చేయాల్సి ఉన్నా అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఇటుక బట్టీ ఏర్పాటు చేయాలంటే పరిశ్రమలశాఖ, మైనింగ్, రెవెన్యూ, కార్మికశాఖ, రవాణ శాఖ, విద్యుత్ శాఖల నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఎలాంటి అనుమతుల్లేకుండానే నిర్వహిస్తున్నారు.

అనుమతులు ఇవ్వలేదు

ఇటుక బట్టీల నిర్వహణ కోసం రెవెన్యూశాఖ తరపున ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. పట్టా భూముల్లో ఏర్పాటు చేయరాదు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం.

–దశరథ్, తహసీల్దార్, పెద్దకొడప్‌గల్

పనుల్లో నాణ్యత పాటించాలి



కుప్రియాల్‌లో పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ



పెద్దకొడప్‌గల్ మండలం తలాబ్ తండాలో..

సదాశివనగర్: నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని ఎంపీపీ గైని అనసూయ, జెడ్పీటీసీ కమిలి నర్సింలు సూచించారు. ఆదివారం వారు మండలంలోని కుప్రియాల్ గ్రామంలో సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయిరెడ్డి, ఉప సర్పంచ్ సంజీవ్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ సాయాగౌడ్, మండల రైతుబంధు అధ్యక్షుడు భూంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, రైతుబంధు జిల్లా డైరెక్టర్ గడీల భాస్కర్, ఎంపీటీసీ స్వరూప భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్: మండలంలోని తలాబ్ తండాలో సిమెంట్ రోడ్డు పనులను సర్పంచ్ గణపతి ప్రారంభించారు. పనుల్లో నాణ్యత లోపించకూడదని ఆయన సూచించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



సైకిల్ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థినులు

మద్నూర్: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఆరోగ్యం, వెల్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థినుల చేత వన్ కేర్ సైకిల్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సంగీత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు.

కరాటేలో ప్రతిభ

దోమకొండ: మండల కేంద్రంలో ఆదివారం ఒకినోవా గోజోరూయో కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కరాటే గ్రాండ్ మాస్టర్ కామిండ్ల రాజయ్య పర్యవేక్షణలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపిన వారికి ప్రశంసా పత్రాలతో పాటు బెల్టులను అందజేశారు. దోమకొండ, కామారెడ్డి, ముత్యంపేట, జంగంపల్లి, సంఘమేశ్వర్, జనగామ, గొట్టిముక్కుల, అంచనూరు తదితర గ్రామాలకు చెందిన 198 మంది పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే బ్లాక్‌బెల్ట్ మాస్టర్లు కామిండ్ల నవీన్, కేకే స్వామి, రాజేందర్, సిద్ధరాములు, సాయినాథ్, సంతోష్, చింటు, రాహుల్, రోహిత్, సాత్విక్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసా పత్రాలు అందుకుంటున్న క్రీడాకారులు

పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభం



బాన్సువాడ రూరల్: మండలంలోని బోర్లం క్యాంపు తండా గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులను సర్పంచ్ నాన్కుబాయి ఆదివారం భూమిపూజ చేశారు. ప్రస్తుతం పంచాయతీ కార్యాలయం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయిలు, ఎంపీటీసీ యశోదారతన్, నాయకులు నాన్కుపీర్యానాయక్, శ్రీనివాస్‌రెడ్డి, చందర్, నన్యానాయక్, లాల్‌సింగ్, అంజనేయులు, పవన్, నాని, కపిల్, కిషన్, క్రిష్ణప్ప, బాషుమియా, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



భిక్కనూరులో మాట్లాడుతున్న ఎస్సై గాంధీ



దోమకొండలో తనిఖీ చేస్తున్న ఎస్సై సుధాకర్

భిక్కనూరు: మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని ఎస్సై గాంధీగౌడ్ తల్లిదండ్రులకు సూచించారు. ఆదివారం ఆయన రోడ్డు నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ: మండల కేంద్రంలో ఆదివారం పోలీసులు వాహనాలను తనిఖీ చేసి హెల్మెట్, రిజిస్ట్రేషన్ తదితర ధ్రువపత్రాల్లేని వాహనదారులకు జరిమానా విధించినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. ఆయన వెంట కానిస్టేబుల్ లింగం, సామ్రాట్ తదితరులు ఉన్నారు.

కార్యవర్గం..

- రెడ్డి సంక్షేమ సంఘం..



సమావేశమైన రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు



సతీశ్‌రెడ్డి

భిక్కనూరు: మండంలోని పెద్ద మల్లారెడ్డి రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఆ సంఘం మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి సమక్షంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెంజర్ల సతీశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఇటిక్యాల వెంకటేశ్వర్‌రెడ్డి, కోశాధికారిగా పట్లూరి కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పెంజర్ల భూపాల్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా బాపురెడ్డి, సలహాదారులుగా గజ్వేల్ శ్రీనివాస్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.

- డెకొరేషన్ జిల్లా అసోసియేషన్..



ఎన్నికైన డెకొరేషన్ అసోసియేషన్ సభ్యులు

కామారెడ్డి టౌన్: జిల్లా డెకొరేషన్ యూనియన్ కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా విపుల్‌జైన్, అధ్యక్షుడిగా రవిపాటిల్, ఉపాధ్యక్షులుగా గంట మధు, దేవరాజు, దిలీప్, ప్రధాన కార్యదర్శిగా కోనా శ్రీనివాస్, కార్యదర్శిగా జంపాల ప్రసాద్, కోశాధికారిగా అరుణ్, సలహాదారులుగా జుబేర్, తరుణ్‌జైన్, నోములలింగం, నర్మాల వెంకటి, కొట్టాలపల్లి రాజు ఎన్నికయ్యారు.

సంక్షిప్తం

రేపటితో దరఖాస్తు గడువు ముగింపు

బాన్సువాడ రూరల్: ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలల్లో 6 నుంచి 9వ తరగతుల్లో బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి మంగళవారం లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని బోర్లం సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పద్మకుమారి కోరారు. వచ్చే నెల 16న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు.

పర్యావరణ విద్య పరీక్షకు హాజరు తప్పనిసరి

బాన్సువాడ రూరల్: ఇంటర్ విద్యార్థుల కోసం సోమవారం నిర్వహించనున్న ఈనెల పర్యావరణ విద్య పరీక్షలకు విద్యార్థులు తప్పకుండా హాజరు కావాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జయకుమారి సూచించారు.

ముమ్మరంగా చెరుకు క్రషింగ్

సదాశివనగర్: మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ ముమ్మరంగా సాగుతుంది. శనివారం నాటికి 3.92 లక్షల టన్నులకు పైగా క్రషింగ్ జరిగినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు పేర్కొన్నారు.

వన నర్సరీ పరిశీలన

నిజాంసాగర్: మండలంలోని ముగ్దుంపూర్ గ్రామ పంచాయతీ వన నర్సరీని ఆదివారం గ్రామ సర్పంచ్. బీమన్‌పల్లి లక్ష్మీనారాయణ పరిశీలించారు. గ్రామ పంచాయతీలో పదివేల మొక్కలు పెంపకం లక్ష్యంగా నర్సరీని సిద్ధం చేయాలని ఈజీఎస్ సిబ్బందికి ఆయన సూచించారు. ఆయన వెంట ఉపాధి హామీ పథకం క్షేత్రస్థాయి సహాయకులు గంగారాం, తదితరులు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

భిక్కనూరు: శ్రీసిద్ధరామేశ్వరాలయం అభివృద్ధికి రాజంపేట మండల కేంద్రానికి చెందిన ముత్యపు రమేషుగుప్త, విజయ దంపతులు రూ. 10 వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్‌రెడ్డి, పూజారి రాజేశ్వరశర్మ పాల్గొన్నారు.

ఆధునిక హంగులతో గ్రంథాలయం

- నేడు ప్రారంభించనున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్



బీబీపేటలో నిర్మించిన నూతన గ్రంథాలయం



గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఫర్నిచర్

బీబీపేట: మండల కేంద్రమైన బీబీపేటలో ఆధునిక హంగులతో రూ. 55 లక్షలు ఖర్చు చేసి గ్రంథాలయాన్ని నిర్మించారు. ప్రభుత్వ విప్ గంప గోవర్దన్ సోమవారం ప్రారంభించనున్నారు. ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం వరుసగా నోటిఫికేషన్లు జారీ చేయడం నిరుద్యోగులు చదువుకునేందుకు వీలుగా గ్రంథాలయం లోపల అవసరమైన వసతులు కల్పించారు. రెండస్తుల్లో నిర్మాణం చేపట్టగా మొదటి అంతస్తులో పత్రికలు, రెండో అంతస్తులో పుస్తకాలు చదువుకునేందుకు వీలుగా ప్రత్యేక కుర్చీలు, టేబుళ్లు, ఇతర ఫర్నిచర్ ఏర్పాటు చేశారు.

హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే

గాంధారి: గిరిజనులు సంప్రదాయంగా జరుపుకునే లెంగి (హోలీ) వేడుకను మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించరు. వేడుకల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ పాల్గొని గిరిజనులతో కలిసి నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శంకర్ నాయక్, పలు తండాలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.



వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేందర్

ఇవి ఇడ్లీలేనా?

నాగిరెడ్డిపేట: ఇడ్లీలు గట్టిగా ఉంటే పిల్లలు ఎలా తింటారు అని నాగిరెడ్డిపేట సర్పంచ్ కిచ్చయ్యగారి సునీతరెడ్డి ఎస్సీ హాస్టల్ వార్డెన్ రాములును ప్రశ్నించారు. స్థానిక ఎస్సీ బాలుర హాస్టల్‌ను ఆదివారం ఆమె తనిఖీ చేసి ఇడ్లీలను పరిశీలించి నాణ్యతపై ప్రశ్నించారు. ఇడ్లీలు గట్టిగా ఉంటే విద్యార్థులు ఎలా తింటారని వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం వడ్డించాలని వార్డెన్ రాములుకు ఆమె సూచించారు.



ఇడ్లీలను పరిశీలిస్తున్న సర్పంచ్ సునీతరెడ్డి

కంటి అద్దాల పంపిణీ

సదాశివనగర్: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మదన్‌మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొంబోతుల లింగాగౌడ్, వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఇర్షాదొద్దీన్, ద్యాగరి సంతోష్‌రెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.



సదాశివనగర్‌లో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు, సిబ్బంది

సమాచారం..

నేడు మండల సర్వసభ్య సమావేశం

బీబీపేట: రైతు వేదికలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పూర్ణచంద్రోదయ కుమార్ తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

ఆలయ భూములు కౌలు కోసం వేలం పాట

మద్నూర్: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ ఆలయానికి చెందిన వ్యవసాయ భూములను కౌలుకు ఇచ్చేందుకు సోమవారం ఆలయ ప్రాంగణంలో వేలం పాట నిర్వహించనున్నారు.

9న మండల సమావేశం

భిక్కనూరు: మండల సర్వసభ్య సమావేశం 9న ఎంపీపీ గాలిరెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అనంత్‌రావు తెలిపారు. సభ్యులు, అధికారులు సకాలంలో సమావేశానికి హాజరై అభివృద్ధి పనులపై చర్చించాలని కోరారు.

11న మంత్రి సత్యవతి రాథోడ్ రాక

నస్రుల్లాబాద్: మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో రూ. 7 కోట్లతో నిర్మించనున్న వసతి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు 11న మంత్రి సత్యవతి రాథోడ్ రానున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ తెలిపారు.

ఆధ్యాత్మికం

ఘనంగా బీరప్ప, కామరాతి ఆలయ ఉత్సవాలు



బీబీపేట: మండల కేంద్రంలోని కుర్మ సంఘం అధ్వర్యంలో బీరప్ప, కామరాతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గంగ బోనాన్ని తీసుకెళ్లారు. చెరువులో ఉంచిన లింగాలను తీసుకొచ్చారు. కుర్మ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఇంటి నుంచి బోనాలతో ఊరేగింపుగా వెళ్లి స్వామికి సమర్పించారు. ఉప్పర్‌పల్లిలో యాదవ సంఘం అధ్వర్యంలో మల్లికార్జునస్వామి ఆలయం తృతీయ ఉత్సవాల్లో భాగంగా గంప బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పర్శరాంలు, దేవరాజు, బీరయ్య, మల్లయ్య, రాజు, మహేష్, మహంకాళి, కిష్టయ్య పాల్గొన్నారు.

నల్లపోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

నిజాంసాగర్(జుక్కల్): బోరంచ నల్లపోచమ్మ ఆలయంలో ఆదివారం జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌సిందే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి వొడిబియ్యం సమర్పించారు.



బోనాల పండుగ



భిక్కనూరు: శ్రీసిద్ధరామేశ్వరనగర్‌లో బోనాల పండగ ఘనంగా నిర్వహించారు. పోశమ్మ, ఊరడమ్మ, మేలమ్మ, ముత్యాలమ్మ, మల్లన్న, పెద్దమ్మ ఆలయాల్లో బోనాలు సమర్పించారు.

మైసమ్మ ఆలయంలో భక్తుల సందడి

నస్రుల్లాబాద్: మండలంలోని మైలారం గ్రామంలో గల కొచ్చెరి మైసమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ఇందులో భాగంగా పలువురు భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

హిందూ ధర్మరక్షణకు కృషి చేయాలి



కామారెడ్డి అర్బన్: హిందువులు ధర్మరక్షణ కోసం కృషి చేయాలని స్వామీజీలు కోరారు. స్థానిక శ్రీకృష్ణ ఆశ్రమం నిర్వహకులు, శ్రీరామకోటి జపలిఖిత ప్రచారకులు కృష్ణానందస్వామి 77వ జన్మదినం సందర్భంగా శ్రీకృష్ణ ఆశ్రమంలో విశ్వశాంతి యజ్ఞం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ఆశ్రమాలకు చెందిన స్వామిజీలు సాక్షినందస్వామి, రాధనందస్వామి, అనంత ఆనందస్వామి, సత్యానందస్వామి, విశ్వాత్మానందస్వామి హాజరయ్యారు.

జగద్గురు రేణుకాచార్యుల జయంతి

నిజాంసాగర్: మండంలోని గున్కుల్ గ్రామంలో ఉన్న నిత్యసుమంగళి మాత ఆలయం వద్ద ఆదివారం జగద్గురు రేణుకాచార్యుల జయంతి వేడుకలను వీరశైవ జంగం సమాజం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వీరశైవ జంగమ సమాజం మండల అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, ప్రచార కార్యదర్శి లత, సభ్యులు నరేష్, ఉదయ్‌సాయి, సాయి నితిన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సీవోఈ-సెట్ పరీక్ష



ఎల్లారెడ్డి పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు

ఎల్లారెడ్డి/బాన్సువాడ రూరల్ /భిక్కనూరు: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాలల్లో అడ్మిషన్ల కోసం ఆదివారం నిర్వహించిన సీవోఈ సెట్ –2023 పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. ఎల్లారెడ్డిలో 448 మందికి గాను 423 మంది హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కృతమూర్తి తెలిపారు. బాన్సువాడ మండలం బోర్లంక్యాంపు తండాలో నిర్వహించిన పరీక్షకు 476 మందిలో 420 మంది హాజరయ్యారని ప్రిన్సిపల్ పద్మకుమారి తెలిపారు. కొయ్యగుట్ట గురుకులంలో నిర్వహించిన పరీక్షలకు 572 మందికి గాను 521 మంది హాజరయ్యారని ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు. భిక్కనూరు సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో నిర్వహించిన పరీక్షకు 448 మందిలో 422 మంది హజరైనట్లు ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి వెల్లడించారు. డీగ్రీలో ప్రవేశ పరీక్షకు 444 మందిలో 410 మంది విద్యార్థులు హాజరయ్యారని వెల్లడించారు.